## ఇస్లామ్‌లో మహాపాపమేది?

ఏకైక దేవుడిని తప్ప మరొకరిని ఆరాధించడం లేదా దేవుడికి భాగస్వాములను కల్పించడం ఇస్లామ్‌లో మహాపాపం. అంటే దేవుడి గుణగణాలను ఇతర వస్తువులకు (విగ్రహాలు వగైరాకు) ఆపాదించడం కూడా ఇందులో చేరిఉంది. అలాగే దేవుడికి కుమారుడు, తల్లి, లేదా మరో భాగస్వామి ఉన్నాడని చెప్పడం, దేవుడి పట్ల అవిధేయత చూపడం కూడా ఇందులో చేరి ఉంది.

## ఇస్లామ్ దృష్టిలో మహిళలు

ఇస్లామ్ దృష్టిలో స్త్రీ పురుషులు సమానులు. కర్మలకు శిక్షా బహుమానాల విషయంలో ఇద్దరినీ సమానంగానే చూడడం జరుగుతుంది. స్త్రీపురుషులందరినీ సృష్టించిన దేవుడు స్త్రీ పురుషులకు వేర్వేరు పాత్రలు, బాధ్యతలు కేటాయించాడు. ఈ వైవిధ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్త్రీలకు ఉన్నత గౌరవాదరాలు కల్పించడం జరిగింది. వారి పట్ల ఎలాంటి అణిచివేతనైనా ఇస్లామ్ అంగీకరించదు.

> స్త్రీపురుషులందరినీ సృష్టించిన దేవుడు స్త్రీ పురుషులకు వేర్వేరు పాత్రలు, బాధ్యతలు కేటాయించాడు.

## మూలపాపం అన్న భావన ఇస్లామ్‌లో ఉందా?

ఇలాంటి భావనేది ఇస్లామ్‌లో లేదు. దేవుడు న్యాయశీలుడు. ఏ మనిషైనా అతను చేయని పాపానికి అతడిని బాధ్యుడిగా చేయడం జరగదు.

## జిహాద్ అంటే ఏమిటి?

జిహాద్ అంటే సంఘర్షణ. దైవప్రసన్నత కోసం ధర్మం కోసం సంఘర్షించడం, త్యాగాలు చేయడం. భాషాపరంగా జిహాద్ అంటే కేవలం సంఘర్షణ అని మాత్రమే అర్థం. మంచి పనులు చేయడానికి, దానధర్మాలు చేయడానికి సంఘర్షించడం లేదా ఇస్లామీయ సైనిక చర్యల్లో చేరడం ఇవన్నీ జిహాద్ క్రిందికే వస్తాయి. సమాజ సంరక్షణ కోసం, అణిచివేతలను అడ్డుకోవడానికి, న్యాయాన్ని కాపాడ్డానికి జరిగే సైనిక జిహాద్‌నే ఎక్కువగా సూచిస్తున్నారు.

## ఇస్లామ్ దృష్టిలో టెర్రరిజం

యుద్ధంలో అమాయకులైన పౌరులపై దాడి చేయడం అత్యంత హీనమైన చర్య, ఇస్లామ్ దీన్ని నిషేధిస్తుంది. వాస్తవానికి యుద్ధంలో అయినా సరే చెట్లు, పొలాలు, పశువులకు నష్టం కలిగించే అనుమతి కూడా ఇస్లామ్ ఇవ్వదు. ఇక అమాయక పౌరులపై దాడిని సహించే ప్రశ్నే లేదు. ఇస్లామ్ విధించిన నైతికమైన యుద్ధనియమాలకు ఇది ఒక ఉదాహరణ మాత్రమే. టెర్రరిజమ్ వేరు, దురాక్రమణలపై ప్రతిఘటన వేరు ఈ రెంటి మధ్య తేడాను కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఇస్లామ్ టెర్రరిజాన్ని ముమ్మాటికి వ్యతిరేకిస్తుంది, ఖండిస్తుంది.

## మతాలన్నీ ఒక్కటేనా?

మంచి అలవాట్లు, ఇతరులపట్ల దయ చూపడం తదితర బోధనలకు సంబంధించి మతాలన్నింటిలోను ఒకేవిధమైన బోధనలున్నాయి. ఇస్లామ్ అదనంగా దేవుడి ఔన్నత్యాన్ని ఖచ్చితంగా తెలియజేయడమే కాదు, దేవుడు ఒక్కడేనని నొక్కి చెబుతుంది. ఆయన మాత్రమే లోపరహితుడని, పరిపూర్ణుడని స్పష్టం చేస్తుంది. ఇతర మతాలకు ఇస్లామ్‌కు ఉన్న తేడా ఏమిటంటే దేవుడి నిర్వచనం విషయంలో ఇస్లామ్ ఖచ్చితంగా ఉంది. దైవసృష్టికి, దేవుడికి మధ్య స్పష్టమైన తేడా ఉంది. స్తుతి స్తోత్రాలన్నీ కేవలం దేవుడికే చెందుతాయి. ఇస్లామ్ సమగ్రమైనది, సరళమైనది మాత్రమే కాదు లోతైనది కూడా. దైవవాక్యాలు సురక్షితంగా ఉన్న ధర్మం. ఇతర దైవ ప్రవక్తలను ఇస్లామ్ నిరాకరించదు, ప్రవక్తలందరూ ఒకే సందేశాన్ని తీసుకువచ్చారని బోధిస్తుంది.

## హలాల్ ఆహారం అంటే ఏమిటి?

హలాల్ అంటే ధర్మబద్ధమైనదని అర్థం. దేవుడు అనుమతించిన ఆహారం ధర్మబద్ధమైనది. సాధారణంగా చాలా ఆహారపదార్థాలు హలాల్‌గానే పరిగణనపొందాయి. పందిమాంసం, ఆల్కాహాల్ తప్ప. పశుమాంసం విషయంలో సరయిన పద్ధతిలో పశువధ జరగవలసి ఉంటుంది. పశువధకు ముందు దేవుని పేరు పలుకడం, పశువుకు బాధ తక్కువ కలిగేలా చూడడం ఇందులో ముఖ్యమైనవి.


## ఎవరు ముస్లిమ్‌గా మారవచ్చు?

ముస్లిమ్‌గా మారడం అంటే దేవుని ఔన్నత్యాన్ని ఒప్పుకుని, దేవునికి విధేయత చూపడం ద్వారా ఆయనతో దగ్గరి సంబంధాన్ని నెలకొల్పుకోవడం. ఇలా చేయడం వల్ల ఇహలోకంలో సంతృప్తి సంతోషాలే కాదు పరలోకంలో సాఫల్యం లభిస్తుంది.

అల్లాహ్ మానవులందరికీ ఇస్లామ్ తలుపులు తెరిచి ఉంచాడు. మనిషి గత జీవితం, ప్రస్తుత పరిస్థితులు ఏవైనా సరే ఇస్లామ్ తలుపులు తెరిచే ఉన్నాయి. కాబట్టి ఎవరైనా ఎప్పుడైనా ముస్లిమ్‌గా మారవచ్చు. క్రింది విశ్వాస ప్రకటన చేయడం ద్వారా ఎవరైనా ముస్లిమ్‌గా మారవచ్చు.

"అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హులెవరు లేరని సాక్ష్యమిస్తున్నాను. ముహమ్మద్ అల్లాహ్ ప్రవక్త అని సాక్ష్యమిస్తున్నాను."

> ముస్లిమ్‌గా మారడం ద్వారా మనిషి ఇహలోకంలో జీవితలక్ష్యాన్ని, సంతృప్తిని పొందగలడు. పరలోకంలో సాఫల్యం సాధించగలడు.



# ఇస్లామ్ గురించి

## తరచు వినిపించే ప్రశ్నలు

## వాస్తవాల పరిచయం

సంప్రదించండి

**ఇస్లామిక్ ఇన్ఫర్మేషన్ సెంటర్**

IIC

040 - 6832 7832 - Hyderabad

**మౌలిక విషయాలు** తెలుసుకుందాం

**040 - 6832 7832**

Toll Free 1800 572 3000

www.discovertruepath.com

You Tube : DiscoverTruePath

## ఇస్లామ్ అంటే ఏమిటి? ముస్లిములంటే ఎవరు?

ఇస్లామ్ మనిషికి సహజమైన, సంపూర్ణమైన జీవనవిధానం. మనిషి దేవునితోను, దైవసృష్టితోను తన సంబంధం పట్ల శ్రద్ధ చూపాలని, సమాజానికి, మనిషికి ఉపయోగపడే, దేవుడు ఆమోదించిన మంచిపనులు చేయడం ద్వారా నిజమైన శాంతి సంతోషాలు పొందాలని బోధిస్తుంది.

ఇస్లామీయ సందేశం చాలా సరళమైంది : ఒకేఒక్క నిజమైన దేవుడిని మాత్రమే విశ్వసించాలి, ఆయన్ను మాత్రమే ఆరాధించాలి. ప్రవక్త ముహమ్మద్ (ఆయనకు శాంతి కలుగుగాక)ను చిట్టచివరి ప్రవక్తగా విశ్వసించాలి. ఇస్లామ్ అంటే దేవునికి విధేయత చూపడమని అర్థం. ఇస్లామ్‌ను అనుసరించేవారిని ముస్లిములంటారు. ముస్లిములు ఏ జాతి వారయినా లేదా ఏ సముదాయానికి చెందినవారయినా కావచ్చు.

## జీవితలక్ష్యం ఏమిటి?

> దేవుడు మనిషికి ఆలోచనల, ఆచరణల స్వేచ్ఛను ఇచ్చాడు. ఎవరు స్వచ్ఛందంగా తన ఆదేశాల ప్రకారం జీవిస్తారో పరీక్షించ డానికి ఇలా చేసాడు.

మనుష్యులు గమ్యరహితంగా తిరగడానికి దేవుడు పుట్టించలేదు. నిజానికి ఒక గొప్ప లక్ష్యం ఉంది. ఒకేఒక్క దేవుని విశ్వసించి, ఆయన్ను మాత్రమే ఆరాధించడం, ఆ విధంగా ఆయన ఆదేశాలకు అనుగుణంగా జీవించడమే ఆ లక్ష్యం. ఆయన పంపిన హితబోధను అనుసరించడం వల్ల అన్నివిధాలుగా సఫలజీవితాన్ని గడపగలము. అంతేకాదు, నరకం నుంచి తప్పించుకుని, స్వర్గాన్ని పొందగలము. మనిషి విచక్షణా జ్ఞానానికి, హేతుబద్ధ ఆలోచనలకు పరీక్ష ఏమంటే, సృష్టిలో దేవుని చిహ్నాలను పరిశీలించి, అవగాహన చేసుకుని ఆయన పంపిన హితబోధ ప్రకారం జీవించడం.

## అల్లాహ్ అంటే ఎవరు?

అల్లాహ్ అంటే ఒకే ఒక్క నిజమైన దేవుడని అర్థం. ఆయనకు భాగస్వాములు ఎవరూ లేరు. ఆయనకు సమానులు ఎవరు లేరు. ఆయనకు తల్లిదండ్రులు, సంతానం ఎవరు లేరు. ఆయన్ను సూచించే గుణవాచకాలన్నీ ఖచ్చితమైనవి. ఉదాహరణకు, సృష్టికర్త, కరుణామయుడు, మహాశక్తిమంతుడు, న్యాయశీలుడు, మహావివేకవంతుడు, మహాజ్ఞాని తదితర గుణవాచకాలన్ని ఖచ్చితమైనవి. మనుష్యులు గాని మరెవ్వరు గాని ఆయనకు సాటి కాదు. ఆయన విశ్వసామ్రాజ్యాధిపత్యంలో ఎవరికి భాగం లేదు. ఆయన దైవిక గుణగణాల్లో ఎవరికి భాగం లేదు. ఆ విధంగా ఆయన ఒక్కడు మాత్రమే ఆరాధనకు అర్హుడు.

## ముహమ్మద్ ఎవరు?

మానవాళికి ఏకదైవారాధన పిలుపు నివ్వడానికి వచ్చిన సుదీర్ఘమైన ప్రవక్తల పరంపరలో చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ (స). ఆయన ఒక తండ్రిగా, భర్తగా, బోధకుడిగా, నాయకుడిగా, న్యాయమూర్తిగా మానవాళి ముందు ఆదర్శవంతమైన నమూనాగా జీవించారు. నిజాయితీ, న్యాయం, ప్రేమాభిమానాలు, ధైర్యసాహసాలు మూర్తిభవించిన ఉదాహరణగా నిలిచారు. ఆయన పట్ల ముస్లిములు అత్యున్నత గౌరవాదరాలు చూపిస్తారు. ప్రవక్తలందరి పట్ల ముస్లిములు గౌరవాదరాలు చూపించినా, ముహమ్మద్ (స) తో సహా ప్రవక్తలు ఎవరినీ ముస్లిములు ఆరాధించడం జరుగదు.

## ఇస్లామ్ ప్రామాణిక గ్రంథాలేవి?

ఇస్లామీయ జ్ఞానం పొందడానికి ప్రాథమికమైన, మౌలికమైన గ్రంథం దివ్యఖుర్‌ఆన్. ఇస్లామీయ బోధనల ప్రాథమిక సూత్రాలన్నీ ఇందులో ఉన్నాయి. ఆ తర్వాత ద్వితీయ ప్రామాణిక గ్రంథాలు హదీసు గ్రంథాలు. ప్రవక్త ముహమ్మద్ (స) చెప్పిన మాటలు, ఆచరణలను ఆయన అనుచరులు ఆ తర్వాతి తరాలకు అందించారు. వాటి క్రోడీకరణే హదీసు గ్రంథాలు.

హదీసు గ్రంథాల క్రోడీకరణలో విశ్వసనీయత విషయంలో అత్యంత కఠినమైన నియమాలను పాటించడం జరిగింది. ముస్లిములకు ఖచ్చితమైన మార్గదర్శకత్వమిచ్చే సమాచారం వీటిలో లభిస్తుంది. ఇస్లామీయ బోధనలన్నీ ఖుర్‌ఆన్, హదీసులపై ఆధారపడినవే.

## ఖుర్‌ఆన్ అంటే ఏమిటి?

దేవుని తరపున మానవాళికి పంపబడిన చిట్టచివరి హితబోధ దివ్యఖుర్‌ఆన్. మంచి చెడులను విడమర్చి తెలియజేసే గ్రంథం. దివ్యఖుర్‌ఆన్ వాక్యాలు దేవుని వాక్యాలు. వాటిని ప్రవక్త ముహమ్మద్ (ఆయనకు శాంతి కలుగుగాక) వద్దకు పంపడం జరిగింది. దైవదూత జిబ్రాయీల్ ఈ దైవవాక్యాలను ప్రవక్తకు అందజేసారు. అంతకు ముందు వచ్చిన దైవగ్రంథాలు - ఇంజీల్, తౌరాత్‌లను ఇది ధృవీకరిస్తుంది. అనేక విషయాలను ఖుర్‌ఆన్ వివరిస్తుంది. ఉదాహరణకు మానవ ఉనికి లక్ష్యమేమిటి? నిజమైన దైవభావన ఎలా ఉండాలి? దేవుడు ఇష్టపడే, ఇష్టపడని పనులేవి? దైవప్రవక్తల జీవిత విశేషాలు, వాటి నుంచి లభించే గుణపాఠాలు, స్వర్గ నరకాలు, తీర్పుదినం గురించిన ప్రస్తావనలు ఇందులో ఉన్నాయి. 1400 సంవత్సరాల నుంచి ఒక్క అక్షరం కూడా మార్పు చెందకుండా సురక్షితంగా ఉండడం దివ్యఖుర్‌ఆన్ మహత్యం. ఇందులో అనేక వైజ్ఞానిక, చారిత్రక వాస్తవాలు కూడా ఉన్నాయి. ఆ కాలంలో ఎవరికి తెలియని విషయాలివి. కొన్ని వైజ్ఞానిక విషయాలు ఇటీవల ఆధునికకాలంలోనే కనిపెట్టడం జరిగింది. దివ్యఖుర్‌ఆన్ దైవగ్రంథం అని చెప్పడానికి ఇది కూడా ఒక నిదర్శనం.

## ఇస్లామ్‌లోని ముఖ్యమైన ఆచరణలేవి?

**మొదటిది :** విశ్వాస ప్రకటన. అల్లాహ్ తప్ప మరెవ్వరు ఆరాధనకు అర్హులు కాదని, ప్రవక్త ముహమ్మద్ చిట్టచివరి దైవ ప్రవక్త అని ప్రకటించడం.

**రెండవది :** ప్రార్థనలు - రోజుకు ఐదుపూటలు ప్రార్థనలు చేయాలి. ప్రాత:కాలం, మధ్యాహ్నం, సాయంత్రం, సూర్యాస్తమయం జరిగిన వెంటనే, రాత్రి పూట ప్రార్థనలు చేయాలి.

**మూడవది :** నిర్దిష్ట దానాలు - ప్రతి సంవత్సరం తప్పనిసరిగా తమ వద్ద ఉన్న సంపదలో 2.5 శాతం లెక్కకట్టి పేదలకు ఇవ్వాలి. మనిషి మౌలికావసరాలు పోగా అదనంగా సంపద ఉంటే మొత్తం సంపదలో 2.5 శాతం ఇలా పేదలకు ఇవ్వవలసి ఉంటుంది.

**నాలుగవది :** రమజాన్ ఉపవాసాలు - రమజాన్ నెలంతా ముస్లిములు సూర్యోదయానికి ముందు నుంచి సూర్యాస్తమయం వరకు అన్నపానీయాలను, జీవితభాగస్వామితో లైంగిక సంబంధాన్ని త్యజించాలి. అంతేకాదు చెడులకు దూరంగా ఉండాలి.

**ఐదవది :** ధార్మిక యాత్ర - స్తోమత ఉన్న ముస్లిములు సౌదీ అరేబియాలో ఉన్న మక్కా నగరానికి జీవితంలో కనీసం ఒక్కసారయినా ధార్మిక యాత్ర చేయాలి. ఈ ధార్మిక యాత్రలో ఆరాధనలు, ప్రార్థనలు, దానధర్మాలు, ప్రయాణాలు ఉంటాయి. ఇది ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభవం. ముస్లిముల సమైక్యతను, సమానత్వభావాన్ని చాటి చెప్పే సందర్భం.

## ఏసుక్రీస్తు ఇతర ప్రవక్తల విషయంలో ముస్లిముల విశ్వాసమేమిటి?

అల్లాహ్ వేలాది ప్రవక్తలను పంపాడు. ప్రతి జాతిలోను దేవుడు తన ప్రవక్తలను పంపాడు. ప్రతి ప్రవక్త ఒకే దైవసందేశాన్ని ప్రచారం చేశారు. ఒకే ఒక్క దేవుడిని ఆరాధించాలని, ఏకైక దేవుడికి భాగస్వాములను చేర్చరాదని బోధించారు. ఈ ప్రవక్తల్లో కొందరు ఆదం, నూహ్, ఇబ్రాహీం, యాఖూబ్, ఇస్‌హాఖ్, మూసా, ఈసా చిట్టచివరి ప్రవక్త ముహమ్మద్ (వీరందరికీ శాంతి కలుగుగాక). దేవుడు పంపించిన గొప్ప ప్రవక్తలలో ఈసా ఒకరు. ఆయన దైవిక మహత్యంగా తండ్రి లేకుండా జన్మించారు. దేవుని అనుమతితో అనేక మహత్యాలు చేసి చూపించారు.

## చెడులు ఎందుకు జరుగుతాయి?

దేవుడు మనిషిని అనేక విధాలుగా పరీక్షకు గురిచేస్తుంటాడు. ఉదాహరణకు ఆరోగ్యం, కుటుంబం, ప్రకృతి విపత్తులు, సంపద తదితర విషయాల ద్వారా పరీక్షలకు గురిచేస్తాడు. కష్టాల్లో సహనం వహించడం (ఆశాభావాన్ని వదలకుండా, నిరాశకు గురికాకుండా ఉండడం), దేవుడి కరుణాస్వభావం పట్ల కృతజ్ఞత కలిగి ఉండడం (సంపద తదితర దైవానుగ్రహాలపట్ల కృతజ్ఞతతో దైవప్రసన్నత పొందడానికి ప్రయత్నించడం) ద్వారా మనిషి దేవునికి దగ్గర కాగలడు. స్వర్గప్రవేశార్హత పొందగలడు. ఈ జీవితంలో కష్టనష్టాలనేవి తాత్కాలికమైనవి. కాని పరలోక జీవితం శాశ్వతమైనది.

> మీలో మంచి పనులు చేసేవారెవరో పరీక్షించి చూద్దామని ఆయన చావు బ్రతుకులను సృష్టించాడు. ఆయన అత్యంత శక్తి సంపన్నుడు, అత్యధికంగా మన్నించేవాడూను.
> (ఖుర్‌ఆన్ 67:2)

## మరణానంతరం ఏం జరుగుతుంది?

ఈ తాత్కాలికమైన జీవితం నుంచి శాశ్వత జీవితానికి వెళ్ళే మజిలీ మృత్యువు. తీర్పుదినాన ప్రతి ఒక్కరిని బతికించి కర్మలలెక్కతీసుకోవడం జరుగుతుంది. ఆ రోజున అందరికీ న్యాయం జరుగుతుంది. ఇక్కడ అన్యాయాలకు, అణిచివేతలకు గురయినవారికి తగిన పరిహారం లభిస్తుంది. వారికి దేవుడు న్యాయం చేస్తాడు. ఆయన అన్నీ తెలిసినవాడు, న్యాయశీలుడు. దేవునికి విధేయత చూపి, ఆయన్నే ఆరాధిస్తు మంచిపనులు చేస్తూ జీవించినవారు దైవకారుణ్యం వల్ల స్వర్గాన్ని పొందుతారు. అవిధేయత చూపినవారి కోసం నరకాగ్ని ఉంది.

> మంచికి తగిన బహుమతి, చెడుకు తగిన శిక్ష లభించే పరలోకం లేకపోవడ మన్నది దేవుడి శాశ్వత న్యాయానికి విరుద్ధం. శాశ్వత న్యాయం లేనట్లయితే జీవితం నిష్పక్షపాతంగా ఉందనలేము.